# మిగిలింది ముగ్గురే!

- మావోయిస్టు ఉద్యమానికి భారీ దెబ్బ
- కేంద్ర కమిటీ సభ్యుడు నరహరి.. భార్యతో కలిసి లొంగిపోయారు: డీజీపీ సీవీ ఆనంద్
- నరహరికి రూ. 25 లక్షలు.. భార్యకు రూ. 20 లక్షల చెక్కుల అందజేత

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న కేంద్ర కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అలియాస్ విశ్వనాథ్, ఆయన భార్య, స్టేట్ కమిటీ మెంబర్ మెడారి ధనమ్మ అలియాస్ లత మంగళవారం తెలంగాణ పోలీసుల ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. వారిని హైదరాబాద్‌లోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మీడియా ముందు ప్రవేశపెట్టారు.

ఈ సందర్భంగా ప్రభు త్వం తరపున ప్రకటించిన పునరావాస ప్యాకేజీ కింద నరహరికి రూ. 25 లక్షలు, ఆయన భార్య ధనమ్మకు రూ. 20 లక్షల చెక్కులను డీజీపీ అందజేశారు. అనంతరం డీజీపీ మాట్లాడుతూ నరహరి లొంగుబాటుతో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలిందన్నారు. పసునూరి నరహరి స్వస్థలం హనుమకొండ జిల్లా సోమిడి అని, డిగ్రీ చదువు తున్న సమయంలో మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లిపో యారని డీజీపీ తెలిపారు. మావోయిస్టు పార్టీలో చేరిన తర్వాత ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా కుంట దళంలో ప్రస్థానాన్ని ప్రారంభించిన నరహరి, గోపన్న దళం, రామ న్న స్క్వాడ్‌లలో దండకారణ్యంలో చురుగ్గా పనిచేశారని వెల్లడించారు. 1986లో హైదరాబాద్ సిటీ ఆర్గనైజర్‌గా, బెంగళూరులో డెన్ కీపర్‌గా వ్యవహరించారని తెలిపారు.

### ఆయుధాల తయారీలో దిట్ట..

సౌత్ బస్తర్‌లో 10 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ టెక్నికల్ టీమ్‌లో సప్లయ్ అండ్ ఆర్మ్స్ ఆర్గనైజర్‌గా నరహరి పనిచేశారని డీజీపీ తెలిపారు.. ఫైర్ ఆర్మ్స్, మోటార్లు, రాకెట్ ప్రొపెల్డ్ గ్రెనేడ్లు(ఆర్పీజీ), బూబీ ట్రాప్‌లు, క్లేమోర్ మైన్స్, ఐఈడీలను అనుసంధానించడంలో, తయారు చేయడంలో ఆయన నిష్ణాతుడనీ, వందలాది మంది కేడర్‌కు ఆయనే స్వయంగా శిక్షణ ఇచ్చారని వెల్లడించారు. పార్టీలో ఆయన సేవలను గుర్తించిన అగ్రనాయకత్వం రీజినల్ కమిటీ మెంబర్‌గా ప్రమోషన్ ఇచ్చి నాగ్‌పూర్ పంపిందనీ, అనంతరం 2005లో ఝార్ఖండ్‌కు, 2006లో బిహార్-ఝార్ఖండ్ స్టేట్ కమిటీ మెంబర్‌గా బదిలీ చేసిందని పేర్కొన్నారు. 2017లో ఈస్టర్న్ సెంట్రల్ బ్యూరో ఆయన్ను అత్యున్నతమైన కేంద్ర కమిటీ సభ్యుడిగా (సీసీఎమ్) నియమించగా.. ఝార్ఖండ్‌లోని కోల్హాన్ ఏరియాలో స్టేట్ మిలటరీ కమిటీ మెంబర్‌గా, మూడేళ్ల పాటు టెక్నికల్ హెడ్‌గా నరహరి కీలక బాధ్యతలు నిర్వహించారని వివరించారు. ఇటీవల కాలంలో తీవ్ర అనారోగ్య సమస్యల కారణంగానే ఆయన జనజీవన స్రవంతిలోకి రావాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం గాములపాడు గ్రామానికి చెందిన మెడారి ధనమ్మ అలియాస్ లత అలియాస్ పూనం 1988లో నరహరిని వివాహం చేసుకున్నారని డీజీపీ తెలిపారు.

పెళ్లయిన నాటి నుంచి భర్తతో పాటే ఉద్యమంలో కొనసాగా రని వెల్ల డించారు. 2004లో ఆమెను నాగ్‌పూర్ పోలీసులు అరెస్ట్ చేయగా, ఏడేళ్ల పాటు సెంట్రల్ జైలులో శిక్ష అనుభవిం చార నీ, 2011లో బెయిల్‌పై బయటకు వచ్చినప్పటికీ, మళ్లీ అజ్ఞా తంలోకి వెళ్లి ఉద్యమ బాట పట్టారని పేర్కొన్నారు. 2018 నుంచి బిహార్, ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీలో ఉం టూ టెక్నికల్ టీమ్‌కు సపోర్ట్ అందిస్తూ, స్టేట్ కమిటీ మెంబర్ గా బాధ్యతలు నిర్వహించారని డీజీపీ వెల్లడించారు.

### ఇంకా 47 మంది అజ్ఞాతంలో

రాష్ట్రంలో మావోయిస్టుల ఏరివేత, లొంగుబాట్లు విజయవంతంగా సాగుతున్నాయని, 2024 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో వేర్వేరు కేడర్లకు చెందిన మొత్తం 822 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ తెలిపారు. లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం సరైన పునరావాసం కల్పిస్తూ ఆదుకుంటోందని, అందుకే చాలా మంది బయటకు వస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు మావోయిస్టుల నుంచి 334 ఆయుధాలను రికవరీ చేసినట్లు తెలిపారు. ఇటీవలే ఝార్ఖండ్‌లో 15 మంది, ఇవాళ ఇద్దరు అగ్రనేతల లొంగుబాటు తర్వాత.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కేవలం 47 మంది మావోయిస్టులు మాత్రమే అజ్ఞాతంలో మిగిలి ఉన్నారని డీజీపీ వెల్లడించారు. అందులో ఛత్తీస్‌గఢ్‌లో 15 మంది, ఒరిస్సాలో 15 మంది, ఝార్ఖండ్‌లో 13 మంది, తెలంగాణలో ముగ్గురు, ఏపీలో ఒక్కరు మాత్రమే మిగిలారని తెలిపారు.

### లొంగిపొమ్మని గణపతికి పిలుపు

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి, ఆయన భార్య జోడె రత్నా బాయి, వార్త శేఖర్ మాత్రమే ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నా రని డీజీపీ తెలిపారు. వీరంతా వయోభారం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా సమాచారం ఉందని.. వారు కూడా ఆయుధాలు వీడి జనజీవన స్రవం తిలోకి వస్తే తెలంగాణ పోలీస్ డిపార్ట్‌మెంట్ తరఫున మెరుగైన వైద్యం, పూర్తి పునరావాసం కల్పించి భరోసా ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# వడ దెబ్బకు 21 మంది మృతి

**తెలంగాణ న్యూస్ నెట్ వర్క్-ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో ఐదు రోజులుగా వీస్తున్న వడగాలులకు ప్రజలు అల్లాడిపోతున్నారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తం గా వడ దెబ్బకు 21 మంది మృతి చెందారు. ఉత్తర తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. అలాగే వేడిగాలులు కూడా వీచుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 11 మంది, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదుగురు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ముగ్గురు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకరు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ☛ ఉమ్మడి వరంగల్ జిల్లాలో వడదెబ్బ కు ఐదుగురు మృతి చెందారు. ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన వాసం లక్ష్మీనర్సు (60), చెన్నరావుపేట మండలం జిల్లా గ్రామానికి చెందిన సంగెం ఎల్లమ్మ (70) అనే వృద్ధురాలు, మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మచ్చర్ల గ్రామానికి చెందిన సుంచ స్వప్న మృతిచెందారు. ☛ ఉమ్మడి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కోట్ల నరసింహుల పల్లి గ్రామానికి చెందిన అరుకాల నర్సయ్య (58) అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ☛ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదకొండు మంది మృతి చెందారు. అశ్వారావుపేట మండలం లోని వినాయకపురం గ్రామానికి చెందిన దుర్గ(64), దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన పాపమ్మ (66), పెనుబల్లి గ్రామానికి చెందిన నాదెళ్ల శ్రీనివాసరావు (45), జూలూరుపాడు గ్రామానికి చెందిన జబ్బా రామనాధం (55), ఇల్లెందు అర్బన్ సీఎస్‌పీ బస్తీకి చెందిన రాజుకుమార్ (40), అశ్వాపురం గ్రామా నికి చెందిన అమ్మినేని అమృతమ్మ (80)తోపాటు మరో ఐదుగురు మృత్యువాత పడ్డారు. ☛ ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లాలో ముగ్గురు మృతి చెందారు. 14 మండలాల్లో 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం సీసీ లక్ష్మీ నగర్ కాలనీలో తోటరాజు (63), మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో తోట రాజయ్య (63) అనే వృద్ధుడు మృతి చెందాడు. ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా పెంచికల్పేట మండలం గుండె పల్లి లో అలాంటి నారాయణ (61) అనే వ్యక్తి వడ దెబ్బ కు మృతి చెందాడు. ☛ ఉమ్మడి నల్లగొండ జిల్లాదామరచర్ల మండలం లోని వీర్లపాలెం గ్రామానికి చెందిన పోలు పెద్దిరెడ్డి (71) వడదెబ్బకు గుర్రై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

---

Sagarsoft

## సాగర్‌సాఫ్ట్ (ఇండియా) లిమిటెడ్

CIN: L72200TG1996PLC023823
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నం. 111, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 033.
ఫోన్: 040 67191000 ఫ్యాక్స్: 040 23114607, వెబ్‌సైట్: www.sagarsoft.in ఇమెయిల్: info@sagarsoft.in

**మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరము కొరకు స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక**

(₹ లక్షలలో)

| క్ర సం. | వివరములు | కన్సాలిడేటెడ్ | | | | | స్టాండ్ అలోన్ | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు (ఆడిట్ చేయనివి) | డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికం కొరకు (ఆడిట్ చేయనివి) | మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం కొరకు (ఆడిట్ చేయనివి) | మార్చి 31, 2026తో ముగిసిన సంవత్సరం కొరకు (ఆడిట్ చేసినవి) | మార్చి 31, 2025తో ముగిసిన సంవత్సరం కొరకు (ఆడిట్ చేసినవి) | మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు (ఆడిట్ చేయనివి) | డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికం కొరకు (ఆడిట్ చేయనివి) | మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికం కొరకు (ఆడిట్ చేయనివి) | మార్చి 31, 2026తో ముగిసిన సంవత్సరం కొరకు (ఆడిట్ చేసినవి) | మార్చి 31, 2025తో ముగిసిన సంవత్సరం కొరకు (ఆడిట్ చేసినవి) |
| 1 | నిర్వహణల నుండి మొత్తం ఆదాయం | 3736.86 | 4328.91 | 3476.54 | 16440.08 | 14235.85 | 923.59 | 1373.12 | 1233.08 | 4865.75 | 5672.52 |
| 2 | నికర లాభం/(నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు /లేదా అసాధారణ ఐటంలకు ముందు) | (914.86) | 14.81 | 110.92 | (1325.62) | 817.95 | (183.49) | 190.27 | 72.80 | 182.83 | 479.74 |
| 3 | నికర లాభం /(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత) | (914.86) | 14.81 | 110.92 | (1325.62) | 817.95 | (183.49) | 19.27 | 72.80 | 182.83 | 479.74 |
| 4 | నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత) | (903.95) | (65.30) | 55.53 | (1493.63) | 541.82 | (141.92) | 139.63 | 49.98 | 128.73 | 364.86 |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (లాభం (పన్ను తరువాత) కాలానికి మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది) | (740.33) | 74.01 | 177.38 | (1080.19) | 669.39 | (178.61) | 158.45 | 179.60 | 148.50 | 440.14 |
| 6 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/-ప్రతివాటా) | 639.22 | 639.22 | 639.22 | 639.22 | 639.22 | 639.22 | 639.22 | 639.22 | 639.22 | 639.22 |
| 7 | రిజర్వులు బ్యాలెన్స్ షీట్ తేదీ నాటికి రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా | - | - | - | 6360.32 | 6819.41 | - | - | - | 5042.15 | 5021.49 |
| 8 | ప్రతి వాటా ఆర్జనలు (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ | (10.22) | 1.44 | 1.16 | (11.72) | 9.59 | (2.22) | 2.18 | 0.78 | 2.01 | 5.71 |

సూచనలు :

1. సాగర్‌సాఫ్ట్ (ఇండియా) లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క పైన తెల్పిన స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడిన విధముగా మే 25, 2026న జరిగిన తన డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఆమోదించబడినవి. మార్చి 31, 2026తో ముగిసిన సంవత్సరం కొరకు ఫలితాలు ఆడిట్ నిర్వహించబడినవి మరియు మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసికం కొరకు సంస్థాగత ఆడిటర్లచే సమీక్షించబడినవి. కంపెనీ యొక్క సంస్థాగత ఆడిటర్లు ఈ ఫలితాలపై మార్పులేని అభిప్రాయాన్ని వ్యక్తపర్చినారు.
2. సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ("సెబీ") వారిచే జారీచేయబడిన మార్గదర్శకాలు మరియు భారతదేశంలో సాధారణంగా అంగీకరించిన ఇతర గణాంక సిద్ధాంతాలు మరియు అందులో జారీచేయబడిన సంబంధిత నియమావళి ("ఇండ్ ఎఎస్") తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 ("ది చట్టం") యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన విధముగా భారతీయ గణాంక ప్రమాణాలను అనుసరించి కంపెనీ యొక్క స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు తెలుపబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడి మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు ఆడిట్ చేసిన స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం పై ఆర్థిక ఫలితాలు.
4. కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు మార్చి 31, 2026తో ముగిసిన ఆర్థిక సంవత్సరం కొరకు జరగనున్న వార్షిక సర్వసభ్య సమావేశం వద్ద వాటాదారుల ఆమోదానికి లోబడి 15% చొప్పున అనగా ఒక్కొక్కటి రూ.10/- ముఖవిలువ కలిగిన ప్రతి ఈక్విటీ వాటా రూ.1.5/- చొప్పున తుది డివిడెండ్‌ను సిఫార్సు చేసినది.
5. మార్చి 31, 2026తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు కంపెనీ యొక్క స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ (https://www.sagarsoft.in) మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్ (www.bseindia.com) పై పెట్టుబడిదారులకు అందుబాటులో ఉన్నవి.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 25.05.2026

సాగర్‌సాఫ్ట్ (ఇండియా) లిమిటెడ్ కొరకు
సం/- ఎం.జగదీష్
మేనేజింగ్ డైరెక్టర్

---

**CHANGE OF NAME**

I, VOLETI VIDYA RANI W/o IRAGAVARAPU SUBRAMANYAM, R/o Flat 62, Marigold, Serene County, Telecom Nagar, Gachibowli - 500032, have changed my name to IRAGAVARAPU VIDYA RANI.

---

**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ**
మెట్రో జోన్, మింట్ కాంపౌండ్ :: హైదరాబాద్-63

టెండరు ప్రకటన నెం.05/26-27(పత్రికా ప్రకటన)

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ స్పెసిఫికేషన్ నెం.ఇఎంజెడ్-10(కొత్త) & 11 (కొత్త) ఆఫ్ 2026-27**

**ఇ-టెండర్** కొరకు అర్హతగల ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానించబడుచున్నవి: క్యాపిటల్ పనుల క్రింద (ఎ) జనరల్ క్యాటగిరీ (ఇఎంజడ్-10/26-27) క్రింద సికింద్రాబాద్ సర్కిల్ యొక్క సికింద్రాబాద్ కంటోన్మెంట్ డివిజన్‌లో సిఎండి ఆఫ్ 2501 కెవిఎ కొరకు తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (**టిఐఎంఎస్**), అల్వాల్ యొక్క **మెసర్స్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్**కు 33 కెవి హెచ్‌టి సరఫరా (**బి**) **జనరల్ క్యాటగిరీ (ఇఎంజడ్-11/26-27)** క్రింద హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ యొక్క అజామాబాద్ డివిజన్‌లో సిఎండి ఆఫ్ 6000 కెవిఎ కొరకు సిఎటి-IX క్రింద **టిజిఎస్ఆర్‌టిసి, ముషీరాబాద్ బస్‌డిపో** వద్ద **మెసర్స్ డిపో మేనేజర్,** యొక్క విస్తరణ. ఇందుకు సంబంధించి ఏదేని తదుపరి సమాచారాన్ని వెబ్‌సైట్ www.tender.telangana.gov.in మరియు www.tgsouthernpower.org పై చూడవచ్చును.

సం/- చీఫ్ ఇంజనీర్, ఆపరేషన్, మెట్రో జోన్, హైదరాబాద్

DIPR Ro No.3045-PP/CL/Advt/2026-27, Dt. 26.05.2026

---

# వైద్యఆరోగ్య శాఖలో ఆన్‌లైన్ బదిలీలు

- 6 వేల మంది ఉద్యోగులకు స్థానభ్రంశం
- డీహెచ్‌లో అత్యధికంగా 2400 మందికి బదిలీలు
- నెలాఖరుకు ప్రక్రియ పూర్తికి సర్కారు ఆదేశం
- జూన్ రెండోవారం వరకు గడువు కోరిన అధికారులు

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** వైద్యఆరోగ్య శాఖ ఉద్యో గుల బదిలీల్లో అవినీతిని అరికట్టేందుకు ఆన్‌లైన్ బదిలీలకు ప్రభుత్వం సంకల్పించింది. గతంలో ఉపాధ్యాయుల బదిలీలను ఈ విధానంలో నిర్వహించినపుడు ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. దీంతో వైద్యారోగ్యశాఖలోనూ ఈ విధానాన్ని అనుసరించాలని ఉన్నతాధికారులు నిర్ణయించి నట్లు తెలిసింది. ఈ విధానంలో వ్యక్తుల ప్రమేయం లేకుండా ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా బదిలీలు జరిగిపోతాయి. గతంలో వైద్యారోగ్య శాఖలో ఆఫ్‌లైన్ బదిలీలలో అక్రమా లు జరిగాయన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి అమలు చేసే ఆన్‌లైన్ విధానంలో వైద్య సిబ్బందికి ఇచ్చే ఆప్షన్‌లో ఖాళీల వివరాలన్నీ చూపుతారు. వారిచ్చే మొదటి ఐదు స్థానాలను ప్రాధాన్యతగా పెట్టుకుని, మిగిలిన ఖాళీలను కూడా టిక్ చేసుకోవాలని ఉన్నతాధికారులు సూచించారు. ఇచ్చిన ఆప్షన్స్, భాగస్వామి (భార్య/భర్త), ఆరోగ్య పరిస్థితులు, ఖాళీల ఆధారంగా బదిలీ ప్రక్రియ దానంతట అదే జరిగిపోతుందని ఒక అధికారి చెప్పారు. సాధారణ బదిలీల్లో భాగంగా వైద్యారోగ్యశాఖలోని అయా విభాగాధిపతుల పరిధిలో బదిలీ అయ్యే ఉద్యోగుల లెక్క తేల్చారు. మొత్తంగా 6వేల మంది బదిలీ అయ్యే వీలున్నట్లు భావిస్తున్నారు. ఆన్‌లైన్ బదిలీల మార్గదర్శకాలు రేపో మాపో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు. బదిలీల ప్రక్రియను ఈ నెల 31లోగా పూర్తిచేయాలని ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో ఆదేశించింది. జూన్ రెండో వారం వరకు వ్యవధి కావాలని సర్కారును వైద్యశాఖ కోరినట్లు తెలుస్తోంది.

### డైరెక్టర్ ఆఫ్ హెల్త్ లోనే బదిలీలు అత్యధికం

రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకుల పరిధిలోనే ఎక్కువగా బదిలీలున్నాయి. డీహెచ్ పరిధిలో మొత్తం మంజూరైన పోస్టులు 27,812 ఉండగా, ప్రస్తుతం 18226 మంది పని చేస్తుండగా, బదిలీ పరిధిలోకి వచ్చేవారు 7,289 మంది ఉన్నారు. వీరిలో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న వారి గురించి కమిషనర్ స్పష్టత కోరారు. ఈ శాఖలో సిబ్బంది బదిలీల్లో కొన్ని అంశాలపై స్పష్టత కరువైంది. ప్రధానంగా యూని యన్ల నేతలు, ఆఫీసు బేరర్లలో ఎంతమందికి బదిలీల నుంచి మినహాయింపునివ్వాలని, ఏయే సంఘాలకు గుర్తింపు ఉంది, ఒక్కో సంఘానికి ఎంతమందికి బదిలీల మినహాయింపు ఇవ్వాలన్న దానిపై వైద్యశాఖ వద్ద స్పష్టత లేదు. గతంలో హైదరాబాద్లో ఒకేచోట ఉన్నవారు (లాంగ్ స్టాండింగ్) 2,403 మంది ఉన్నట్లు ప్రజారోగ్య శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారు. వైద్య విధాన పరిషత్ పరిధిలో మంజూరైన పోస్టులు 10,454 ఉండగా, ప్రస్తుతం 4,869 మంది పని చేస్తున్నారు. వీరిలో 1,930 మంది బదిలీల పరిధిలోకి వచ్చారు. లాంగ్ స్టాండింగ్ జాబితాలో 920 మంది ఉన్నారు. వైద్యవిద్య సంచాలకుల పరిధిలో పరిస్థితి విచిత్రంగా ఉంది. అక్కడ 8,597 మంజూరైన డాక్టర్ పోస్టులు ఉండగా.. ప్రస్తుతం 3,072 మంది పని చేస్తున్నారు. వీరిలో 1,228 మంది బదిలీ పరిధిలోకి వచ్చారు. లాంగ్ స్టాండింగ్ జాబితాలో 525 మంది ఉన్నారు.

### డీఎంఈలో గుర్తింపు పొందిన సంఘాలెన్నో?

డీఎంఈ పరిధిలోని వైద్య సంఘాలు లెక్కకు మించి ఉన్నాయి. ఇందులో సాధారణ పరిపాలన శాఖ గుర్తించిన వాటి సంఖ్యపై సమాచారం లేదు. లాంగ్ స్టాండింగ్ జాబితాలో 525 మంది వైద్యులుంటే... ఆయా సంఘాల్లో నాయకులు, ఆఫీసు బేరర్ల పేరుతో 600 మందికి పైచిలుకు ఉన్నట్లు సమాచారం. వీరంతా బదిలీల నుంచి మినహాయింపు కోరుతున్నారు.

# ఏసీబీ వలలో తహసీల్దార్

- రూ. 2 లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ
- శామీర్‌పేట్ తహసీల్దార్ ఆఫీస్‌లో ఏసీబీ అధికారుల ఆకస్మిక దాడులు
- డ్రైవర్ ద్వారా లంచం తీసుకున్న సుచరిత

**శామీర్‌పేట, ఆంధ్రప్రభ:** భూమి మార్పిడి కోసం లంచం రూ.2 లక్షలు తీసుకుంటున్న ఘటనలో శామీర్‌పేట తహసీల్దారు సుచరిత ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. రంగారెడ్డి ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో ఈ తనిఖీలు చేపట్టారు. అనంతరం మీడియాతో ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడారు. ఆయన కథనం ప్రకారం శామీర్‌పేట మండలం ఆలియాబాద్ ప్రాంతంలో 30 ఎకరాల భూమి కన్వర్షన్ కోసం రైతు కన్సల్టెంట్ నుంచి ఎకరాకు రూ.లక్ష వంతున రూ.30 లక్షలు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో తహసీల్దార్ డ్రైవర్ ద్వారా రూ.2 లక్షలు తీసుకుంటుండగా పట్టుకున్నారు. కార్యాలయంలోని కీలక పత్రాలు, రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఎమ్మార్వో సుచరితతోపాటు ఆర్డిఓ కీసర రాజేష్ తదితరులను విచారణ చేస్తున్నారు. 2024లో కూడా శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసిన ఎమ్మార్వో సత్యనారాయణ రూ.2 లక్షల లంచం కేసులో డ్రైవర్‌తో కలిసి ఏసీబీకి చిక్కిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. తాజాగా మరోసారి అదే కార్యాలయంలో ఏసీబీ దాడులు జరగడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

---

**MANAPPURAM FINANCE LTD.**

## వేలం నోటీసు

CIN : L65910KL1992PLC006623
Registered Office: W - 4/ 638A, Manappuram House,
P.O. Valapad, Thrissur - 680 567, Kerala, India

ప్రజలకు సాధారణంగా మరియు తనఖాపెట్టినవాళ్ళకు ప్రత్యేకంగా ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఈ కింద తెలియజేయబడిన అకౌంట్‌లలో తాకట్టుపెట్టిన బంగారం ఆభరణాలకు 16.06.2026 న ఈ క్రింద ఇవ్వబడిన మా శాఖల యందు ఉదయం 10 గంటల నుంచి బహిరంగ వేలం నిర్వహించాలని ప్రతిపాదించడమైనది. రిజిస్టర్డు లేఖల ద్వారా కోరినప్పటికీ రుణం చెల్లించడంలో విఫలమైన కస్టమర్‌లకు చెందిన బంగారం ఆభరణాలను మేము వేలంవేస్తున్నాము. వేలంవేయని వస్తువులను మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే మరొక తేదీన వేలం వేయడం జరుగుతుంది. వేదిక లేదా తేదీలో (ఏదైనా ఉంటే) మార్పులు ఉంటే మళ్ళీ నోటీసు ఇవ్వకుండానే వేలం కేంద్రంలో మరియు వెబ్‌సైట్‌లో ప్రదర్శించడం జరుగుతుంది.

తాకట్టుల జాబితా:

ఆదిలాబాద్, ఆదిలాబాద్, 0103400700769874, 9943, 0289, 0867, 1215, 1256, 1269, 1285, 2169, 2240, 2311, 2360, 2467, 2519, 2572, 0103400730024197, 5073, 5108, 5156, 5255, 5282, 5285, 5335, 5336, 5337, 5338, 6167, 6305, 6795, బెల్లంపల్లి, ఆదిలాబాద్, 0125360700037952, 9373, 9891, 9965, 0162, 0176, 0233, 0409, 0125360730028753, 0042, 2434, 2893, 3187, 3412, భైంసా, ఆదిలాబాద్, 0120070700048212, 2246, 2853, 3237, 3537, 3838, 3882, 3889, 3892, 3984, 4764, 4794, 4872, 4934, 5006, 5038, 5045, 5100, 0120070730016719, 8069, 8193, 8237, 8349, 8722, 8843, 8957, 0024, 0026, 0145, 0151, కాలేజ్ రోడ్డు- మంచిర్యాల, 0123710700052144, 3062, 4530, 0123710730027720, 7935, 8411, 0608, 0767, మంచిర్యాల, ఆదిలాబాద్, 0120530700054603, 7631, 7692, 8557, 0120530730037349, 7553, 1882, 1938, 2126, నటరాజనగర్, నిర్మల్, 0134240700040374, 0569, 3113, 3178, 3364, 3394, 4013, 4266, 4755, 4866, 4973, 5049, 5610, 5683, 5715, 6659, 6686, 6825, 6919, 0134240730016858, 3127, 3571, 3609, 3885, 4686, 6544, 6912, నిర్మల్, 0104570700768534, 8860, 8884, 9770, 0179, 0443, 0488, 0573, 0917, 1658, 1826, 1952, 1989, 2016, 0104570730015240, 5338, 5434, 5496, 5497, 5821, 6324, 6522, 7779, 8038, 8159, 8165, భీమ్‌నగర్ గద్వాల్-మహబూబ్‌నగర్, 0121000700039039, 0821, 0859, 0965, 1039, 1615, 1806, 2030, 2963, 0121000730036032, 6601, 6863, మెయిన్ మార్కెట్, గద్వాల్, 0122110700038951, 1226, 1899, 2075, 2118, 2344, 2949, 3021, 3690, 3825, 3835, 3842, 3852, 0122110730028683, 9525, 9782, 0326, 0365, 0440, 0666, 1521, 1593, రాజీవ్ మార్గ్, గద్వాల్, 0131370700034285, 7250, 7675, 7862, 7900, 7914, 7955, 8105, 8164, 8411, 9079, 9089, 9118, 9154, 9223, 9239, 9248, 9249, 9254, 9273, 9274, 0131370730025578, 6350, 6689, 6769, 6919, 6928, 6948, 0281, 0346, హైదరాబాద్ అర్బన్, ఎ.ఎస్.రావు నగర్ సెంటర్, 0107000700048977, 9070, 9443, 9453, 0004, 0145, 0357, 0107000730033974, 3975, 4480, 5279, 7268, ఎ.ఎస్.రావు నగర్, 0125420700028908, 9827, 9876, 9958, 0028, 0173, 0920, 0125420730025992, 6510, 6511, 6933, 7002, అబిడ్స్, 0100840700040547, 1323, 1681, 0100840730007412, 8204, అదిక్‌మెట్ రోడ్డు, 0110030700039693, అఫ్జల్‌గంజ్, 0104870700020751, అల్వాల్, 0105960700052101, 3219, 3426, 3465, 3496, 3572, 4245, 0105960730024426, 7205, 7206, 7503, 8145, 8421, 9959, 0754, ఆల్విన్ కాలనీ-కూకట్‌పల్లి, 0125490700049821, 4696, 4789, 4982, 5112, 5166, 5190, 5228, 5368, 5936, 6872, 7148, 7298, 7354, 7626, 0125490730038739, 9643, 0357, 0866, 4435, 4445, 4559, 5538, 6372, అంబర్‌పేట, 0105480700040981, 0998, 1152, 1452, 0105480730007418, అంబర్‌పేట జంక్షన్-హైదరాబాద్, 0118210700021560, 3334, 3577, 0118210730007989, 9175, 9176, అమీర్‌పేట బల్కంపేట, 0107880700071739, 2912, 3397, 4780, 5098, 5314, 5350, 5605, 5685, 5709, 5751, 5973, 6065, 6148, 6155, 6198, 6213, 6232, 0107880730030806, 4769, 4770, 4948, 7143, 7467, అమీర్‌పేట బల్కమ్‌పేట సెంటర్, 0108510700054406, 7193, 8249, 8466, 8828, 8874, 8998, 0108510730024342, 5165, 5258, 6666, 8590, అమీర్‌పేట సెంటర్, 0108050700042863, 3012, 5577, 6007, 6913, 8269, 8349, 8355, 8464, 8565, 0953, 0108050730027673, 1319, ఆనంద్‌బాగ్, 0107340700038566, 9028, ఆనంద్‌బాగ్ క్రాస్ రోడ్డు, 0114740700023879, 0114740730009944, అశోక్‌నగర్, 0107220700041777, 2791, 0107220730012467, 5881, బి.ఆర్.రెడ్డి నగర్ కాలనీ, 0117850700033412, 7307, 8079, 8285, 9412, 9477, 9512, 0117850730034596, 4795, 4967, 5412, 7848, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్, 0124800700029944, 0640, 1045, 0124800730015151, 5226, 5424, 0060, బాలానగర్ క్రాస్ రోడ్డు, 0104950700730898, బల్కంపేట హైదరాబాద్, 0115480700028472, 8603, 9064, 9082, 9105, 9122, 9149, 9693, 0115480730011889, 2553, 3077, 3204, 3505, 3506, 3507, 3509, 4899, 0223, బండ్లగూడ, 0105320700760547, 0697, 0698, 1055, 2532, 0105320730007733, 7982, 8321, 8369, బంజారాహిల్స్ రోడ్డు నం. 1, 0105710700061345, 2248, 2517, 3017, 3057, 3130, 3145, 4031, 4335, 4340, 4345, 0105710730021698, 3075, 3550, 4709, 4843, 5565, 0240, బాపూజీ నగర్, 0110200700033617, 3857, 4135, 4214, 4632, 5381, 0110200730019081, 0466, 1326, 2283, 2618, 3195, 3820, బర్కత్‌పురా, 0108150700026880, బజార్‌ఘాట్, 0110290700074809, 5226, 6490, 6537, 6616, 6644, 7104, 0376, 0110290730043286, [illegible]

0106970730018146, 1701, 3416, 5105, సరూర్‌నగర్, 0123470700035435, 7674, 8459, 8482, 8512, 8682, 8849, 9867, 0123470730013959, 5657, 6190, 6247, 6512, 6582, 6654, 7320, 7473, 7772, 8867, 8881, ఉప్పల్, 0125670700039571, 9804, 0125670730020549, 2020, 2021, ఉప్పల్ మెయిన్ రోడ్డు, 0101170700756766, 9631, 9649, ఉప్పల్ రింగు రోడ్డు, 0113240700032619, 0113240730013896, 3940, 6122, 6202, 6630, 6858, బి.ఎన్.రెడ్డి నగర్, 0115130700035715, 5846, 6134, 6890, 0588, 0708, 1176, 1709, 1819, 2141, 0115130730024509, 6615, బాలాపూర్ క్రాస్ రోడ్డు, 0121160700036764, 6802, 1578, 1883, 2105, 2399, 2861, 2883, 0121160730023325, 3693, 3832, కొత్తపేట, 0110280700046316, 9003, 9969, 0235, 0318, 0443, 0663, 1111, 0110280730014980, 7864, 8001, 8180, 9077, నిర్మల్‌నగర్-కర్మాన్‌ఘాట్, 0120570700046282, 8520, 0374, 0677, 0862, 1563, 2729, 3324, 3558, 3628, 0120570730027855, 0446, 1253, 2110, 2161, 3357, 5761, 6124, శంషాబాద్, 0131780730015207, 5517, హెచ్‌ఐజి అశోక్ నగర్, 0121750700047258, 7415, 7777, 8734, 9264, 9314, 0121750730026505, 7315, 7548, 7664, 9155, రామచంద్రాపురం-హైదరాబాద్, 0115670700054973, 9381, 0115, 1699, 1742, 4234, 4274, 4334, 0115670730041917, 1918, 4284, 7419, సిద్దిపేట, ముస్తాబాద్ క్రాస్ రోడ్డు, 0124710700054520, 4962, 2524, 3011, 3309, 3713, 5122, 5238, 0124710730025032, 5452, 6194, 7107, 7139, 7584, 9154, సిద్దిపేట, 0124580700072432, 7234, 9171, 9680, 0369, 0663, 1019, 2075, 3657, 4818, 5030, 5063, 5115, 5148, 5232, 5239, 5629, 5651, 0124580730026684, 2700, 7884, 8638, 8720, 9212, 9767, 9821, 0351, 2754, సుభాష్‌రోడ్డు, సిద్దిపేట, 0103300700060666, 1489, 1503, 1586, 1680, 3225, 3375, 3645, 0103300730018360, 9535, 1530, 1534, 1938, ఆలంపల్లి రోడ్డు, 0103660700768640, 8871, 8963, 9194, 9260, 9931, 0005, 0072, 0103660730012494, 2554, 2698, 3610, 4047, 4086, తాండూర్-రంగారెడ్డి, 0131850700041480, 1609, 1910, 2062, 2094, 2116, 2216, 2956, 3019, 3061, 3069, 3160, 0131850730016620, 6838, 7452, 7526, 8047, 8296, 0109, వికారాబాద్, 0110650700052941, 3812, 4233, 4810, 5128, 5168, 0110650730013720, 3756, 4700, భువనగిరి, 0117350700052181, 2378, 3593, 0117350730012096, 5536, 5809, 6007, 6785, 6787, 7708, 8016, 8230, 8317, ఇన్ఫోసిటీ క్రాస్, 0135860700014171, 4305, 4377, 4431, 4440, 4739, 4820, 4914, 0135860730005683, 9083, 9835, టాటానగర్, భోంగీర్, 0103420700051866, 2876, 3096, 3773, 0103420730012873, 3053, 4537, 4994, 5284, 5729, 5730, 6165,

పై వేలంలో పాల్గొనడానికి ఇష్టపడే వ్యక్తులు ఈ క్రింది వాటికి కట్టుబడి ఉండాలి: ఆసక్తి గల బిడ్డర్లు వేలం జరిగిన రోజున EFT/RTGS ద్వారా EMD (విఫలమైన బిడ్డర్లకు తిరిగి చెల్లించబడుతుంది)గా రూ. 10,000/-సమర్పించాలి. బిడ్డర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఐడి కార్డు/పాన్ కార్డును తీసుకురావాలి. మరిన్ని వివరాలకు 9072607147నంబర్‌ను సంప్రదించండి

అధీకృత అధికారి
మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ తరపున